# శాంతమే భూషణం

రచన: శ్రీమతి గుమ్మా కౌసల్యాదేవిగారు

(నా కథకు ప్రోత్సాహ మిచ్చి, మెరుగులుదిద్దిన శ్రీ పూర్ణగారికి నా కృతజ్ఞతలు)

కాంత గృహమునకు లక్ష్మి. పేరుకు తగినట్లు తెల్లవారే సరికల్లా కలకలలాడుతూన్న ముఖముతో మెరుస్తూచురుగ్గా పనిపాటులు చేసుకుంటూన్న గృహిణి. అందకత్తెకూడా ఇనుమునులాగే సూదెంటురాయిలా చూచే వారిని తక్కున ఆకర్షించే ఆనవయౌవన, అంగసౌష్టవం, గుండ్రని ముఖముపై ఆ నల్లటి తిలకం, అరటి దవ్వల్లాంటి దండలూ తళతళ లాడుతూ నవ్వుతూంటే గుంటలు పడేటట్టు నున్నగా మృదువైన చెక్కిళ్లు చూస్తే అప్పుడే దేవలోకంలోంచి దిగిన అప్సరసకన్యలా మెరుస్తూవుంటుంది.

ఆమెకు అనాధులన్నా, పరోపకారమన్నా అమితమైన యిష్టం. ఆమెను ఎవరైనా తన వల్ల వుపకారం జరగాలని చెప్తే, ఆ పని నెరవేరేవరకు నిదురించదు. “తగిన అన్నంలోకి తగిన కూర దొరకదన్నట్లు” ఛాందసురాలైన అత్తవారికి కోడలు యొక్క ప్రవర్తన చూస్తే గిట్టదు. చాలా పిశినిగుట్టు. కాకికికూడా భిక్షం పెట్టదు. అంత కఠిన హృదయ. ఎవరైనా ముష్టివాడు ముష్టి అడిగితే వంటింట్లోంచి మడి నీళ్లు తెచ్చి ఆ అనాధుడు గుమ్మందాటే వరకూ వాడిపైని జల్లడమేగాకుండా అనేక శాపాకారాలు పడుతూ గెంటివేసి, అనాధుడు నిలుచున్న జాగామీద పేడనీళ్లు జల్లేవరకూ ఆ జాగా పవిత్రంగాదన్న మూర్ఖురాలు.

కృష్ణారావు కాంతకు భర్త. భార్యంటే చాలా ప్రేమే కాని తల్లి మాటను జవదాటనివాడు కాడు. “ముసిలి భర్త తన పడుచు భార్యకు గాడిదమల్లె భార్యమాటను జవదాటక ఆమె అడుగులకు మడుగు లొత్తుతూవున్నట్లు”—కాంత ప్రొద్దుటనుంచి వంటలక్కలా పొయ్యిదగ్గర కూర్చొని మధ్యాహ్నం తన అత్తవారికి భోజనం పెట్టింది. అది తిని వేశిన తడవుగా అంతఃపుర కాంతలా ఠేవ్‌మంటూ సావిట్లోకి దారితీసింది ఎంగిలైనా ఎత్తకుండా.

శాంత అప్పుడే భోజనం చేద్దామని కూర్చొంది. విస్తరి ముందు. యింకా కడైనా నోట్లోకి వెళ్లలేదు. యింతలో “అమ్మగారూ! మాతాఃకాలమమ్మా, పిడికెడు అన్నం వుంటే పడెయ్యండమ్మా” అని వీధిలోంచి వొక ఆర్తనాధం విన వచ్చింది. అన్నం గిన్నె చూచింది శాంత. ఖాళీ అయి వూరుకుంది. వెంటనే తన అన్నంలోంచి కొంత అన్న తీసి వెళ్లబోతూంది. కాని నిరాశయింది. అప్పుడే వీధిలో అత్తగారు ప్రత్యక్షంగాకుంటూ శాపాలు ప్రారంభిస్తోంది యిలా—గుంటడా! నీకు వేళాపాళాలేదురా? మాతాఃకాలమమ్మా, మాతాఃకాలమంటూ చెవికోసిన మేకలా అబ్బబ్బ నిద్దర పట్టడంలేను. నిన్ను గన్న తండ్రి యేమయేడు? ఛో, ఛో అంటూ, శాంతనుకూడా వొక ప్రక్క చూపుచూసి—

నీకుకూడా సిగ్గులేదే? యిదా భిక్షం వెయ్యడానికి వేళ. బాబుగారి సొమ్ములా అన్నంపట్టు కొచ్చాఫ్ దానం చెయ్యడానికి. యివి రేపను రోజులనే సంగతి తెలుసునా! మరి యింకేం! మా వాడు రానీ, నీ ధర్మాలేమిటో, దానాలేమిటో నేనూ చూస్తాను అంటూ విషాన్ని గ్రక్కుతూంది.

లేదత్తా! ఒకరువేశి, యింకొకరు వెయ్యకపోతే యిటువంటి అనాధులకు కడుపునిండడం ఎలా? ఎవ్వరూ వెయ్యకుండా వుంటే, రోజుకి ఎంతమంది దీనారులు యీ ఆకలి మంటకు, యీ క్షామబాధకు యీ దరిద్రబానిసదేశంలో బలియౌతారో ఆలోచించండి? అన్నాదో లేదో, ఆ, ఆ ఆగు నోరుమూసుకో! ముందునడు యింట్లోకి అంటూ స్వరం పెద్దది చేసి అంది. యిది చూచిన దీనారుడు గడప దాటి పోయేడు. శాంత యింట్లోకి పోయింది కాని అన్నం ఏమీ నోట్లోకి వెళ్లలా, జరిగిన సంగతినే తలుస్తూ విచారించింది.

కొన్నాళ్ళకి అత్తగారికి జ్వరం ప్రారంభించింది. యింక లాభంలేదని డాక్టరుకూడా అన్నాడు. అత్తగారు పెట్టిన బాధల్ని మఱచి సేవలు చేసింది శాంత. కాని భగవంతుడు లేడూ! ఆ మర్నాడే యీ ప్రపంచాన్ని విడచి అనంత వాయువుల్లో ప్రాణాలు లీనమైనాయి అత్తగారికి. అత్తగారు పోయిన నాటినుండి యిల్లు కలకలలాడుతూ వుంది. అత్తగారు పోవడమే మేలయిందే శాంతకు. ఇంతకూ చాలా అదృష్టవంతురాలే నే, అంటూ యిరుగుపొరుగు అమ్మలక్కలందరూ అనుకోవడం కృష్ణారావు విన్నాడు.

ఇంటికి వచ్చి అమాంతంగా శాంతను కౌగలించుకొని ఆమె హృదయాన్ని తన హృదయానికి హత్తుకొని—శాంతా! అమ్మ చెప్పిన మాటల్ని విని నీకు చాలా బాధలు పెట్టాను. నీవే నా నా భార్యవయినందుకు నే నెంతో అదృష్టవంతుణ్ణి. నే పెట్టిన హింసను మరచి నన్ను క్షమించవూ?

అబ్బా! పోనీ లెద్దురూ? భగవంతుడు తన భక్తుల్ని ఎలాగైతే శిక్షించి పరీక్షిస్తాడో—అలా మీరు నాకు దైవం గాబట్టి మీరు పెట్టిన పరీక్షకు నెగ్గగలిగేను గాబట్టి యిప్పుడు ఆనందం అనుభవిస్తున్నాను. అన్నట్టుగ ఆనందంలో మైమరచాను చెప్పడం. యీ వూళ్లో వున్న "ఆంధ్రమహిళా సంఘంలో నేనుకూడా మెంబరునయి అనాథ స్త్రీలకు విద్యయందు, కళయందు తోడ్పాడాలనివుంది. యేమంటారు?

నీమాటకు అడ్డా శాంతా? "శాంతమే భూషణం" అంటూ కొసవరకూ నెగ్గగలిగే నీ కోరిక తీరుస్తా కాదు—నేనుకూడా స్త్రీ అభ్యుదయానికి తోడ్పతా అంటూ కృష్ణారావు శాంతను తనివి తీరా శాంత చెక్కిళ్లను నిమురుతూ ముద్దు పెట్టుకుంటాడు.

ఆహా! అటువంటి ఆనందం యీ దరిద్రబానిస భారత స్త్రీలకు యిక ముందైనా కలుగుతుందంటారా?




Makes the Skin Soft and Smooth

ASOKA SNOW

అశోకా స్నోను

ఉపయోగించి మీ ముఖ లావణ్యమును కాపాడుకొనుడు. దుష్కర శీతోష్ణ స్థితులయందు మీ వదనారవింద మును కాపాడి నవీనతను ప్రసాదించును.

ఉత్తమమయిన కెమికల్సువల్ల తయారయినది.

తప్పక నేడే ప్రారంభింపుడు.




VIJAYA CHEMICAL & TOILET WORKS

Suryanarayana Chetty St.

Royapuram, Madras.